అక్షర దర్బార్

www.aksharadarbar.com

voice of the people

వెల ₹5

సోమవారం 16, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :266 | పేజీలు :04

36 లక్షల మందికి లబ్ధి

- సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు
- అర్హులకు సన్నబియ్యం కూడా..
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

04

ఏసీబీ వలలో ఫారెస్ట్ ఆఫీసర్

- రూ. 4,500 లంచం తీసుకుంటూ పట్టుబడిన హఫీజుద్దీన్
- జగిత్యాల జిల్లాలో ఘటన

04

ఆకేరులో ఇసుక దొంగలు

తోడేస్తున్నారు!

ఉమ్మ డి వరంగల్ జిల్లాలో సాగు, తాగునీటికి కీలకమైన ఆకేరు వాగు ఇసుకాసురులకు కాసులు కురిపిస్తోంది. జనగామ, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ గుండా ప్రవహించే ఈ వాగులో నిత్యం వందలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను తోడేస్తున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ, నర్సింహులపేట, చిన్నగూడూరు, నెల్లికుదురు మండలాల్లోని పలు గ్రామాల్లో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నది. కొందరు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. మూడు జేసీబీ యంత్రాలు.. ఆరు ట్రాక్టర్లు .. అన్న చందంగా అడ్డదారుల్లో రేయింభవళ్లు తవ్వి రవాణా చేస్తున్నారు. పూర్తిస్థాయిలో నిఘా లేకపోవడంతోపాటు సంబంధిత అధికారులు (మామూలు)గా తీసుకుంటుండటంతో ఇసుక వ్యాపారులకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఫలితంగా నీటి నిల్వల కోసం కోట్ల రూపాయలతో వెచ్చించి నిర్మించిన చెక్‌డ్యాంలు సైతం వరదలకు నీటిపాలవుతున్నాయి.

–అక్షరదర్బార్, మహబూబాబాద్

- వాగు పొడవునా ఇసుకాసురులదే ఇష్టారాజ్యం
- మానుకోట జిల్లాలో మితిమీరుతున్న ఇసుక మాఫియా ఆగడాలు
- అనుమతులు లేకుండానే యథేచ్ఛగా తవ్వకాలు.. రవాణా ..
- అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే అక్రమ దందా !
- రైతుల పంట పొలాలు, మోరీలు, చెక్ డ్యాం గేట్లు ధ్వంసం
- మామూలుగా తీసుకుంటున్న అధికారులు
- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ఆయకట్టు రైతులు

02

- ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలు యథావిధిగా కొనసాగుతాయి
- జిల్లాల రద్దు అంశంపై మంత్రి పొంగులేటి క్లారిటీ

02

ఏ జిల్లాను రద్దు చేయం

ఆ ఆలోచన ప్రభుత్వానికి ఏమాత్రం లేదు

రేపు బీఆర్ఎస్ నిరసనలు

అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్

03

ఇదేం ఫ్లెక్సీ !

పరకాలలో రాజకీయ చర్చకు తెరలేపిన వైనం

- ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో సంబంధితశాఖ మంత్రి ఫోటో మిస్సింగ్
- సీనియర్ నేతలకు దక్కని చోటు
- అంతర్యం ఏంటో అని అధికార పార్టీలో గుసగుసలు

02

ఎంపీఓ సస్పెన్షన్

ఉత్తర్వులు విడుదల

వరంగల్ జిల్లాలో చెన్నారావుపేట మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) అంబటి శ్రీధర్ రాజుపై వేటు పడింది. ఆయన్ను సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ సత్య శారద సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీఓ శ్రీధర్ రాజ్, చెన్నారావుపేట మండలంలోని ఓ అధికారి మధ్య వాగ్వాదం జరిగిందని, ఈ ఘటనతో పాటు ఇతర ఆరోపణలపై విచారణ జరిపిన అనంతరం జిల్లా కలెక్టర్ ఈ తీసుకున్నట్లు తెలిసింది. ఎంపీఓ సస్పెన్షన్ స్థానికంగా చర్చనీయాంశమైంది. –అక్షరదర్బార్, చెన్నారావుపేట

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

తోడేస్తున్నారు!

- ఆకేరులో ఇసుక దొంగలు
- వాగు పొడవునా ఇసుకాసురులదే ఇష్టారాజ్యం
- మానుకోట జిల్లాలో మితిమీరుతున్న ఇసుక మాఫియా ఆగడాలు
- అనుమతులు లేకుండానే యథేచ్ఛగా తవ్వకాలు.. రవాణా..
- అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే అక్రమ దందా !
- రైతుల పంట పొలాలు, మోరీలు, చెక్ డ్యాం గేట్లు ధ్వంసం
- మామూలుగా తీసుకుంటున్న అధికారులు

★ చర్యలు తీసుకోవాలని కోరుతున్న ఆయకట్టు రైతులు

అక్షరదర్బార్, మహబూబాబాద్: ఉమ్మడి వరంగల్ జిల్లాలో సాగు, తాగునీటికి కీలకమైన ఆకేరు వాగు ఇసు కాసురులకు కాసులు కురిపిస్తోంది. జనగామ, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ గుండా ప్రవహించే ఈ వాగులో నిత్యం వందలాది క్యూబిక్ మీటర్ల ఇసుకను తోడేస్తున్నారు. ముఖ్యంగా మహబూబా బాద్ జిల్లా మరిపెడ, నర్సింహులపేట, చిన్నగూడూరు, నెల్లికుదురు మండలాల్లోని పలు గ్రామాల్లో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతున్నది. కొందరు వ్యాపారులు ధనార్జనే ధ్యేయంగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక దందాను కొనసాగిస్తు న్నారన్న ఆరోపణలున్నాయి. మూడు జేసీబీ యంత్రాలు.. ఆరు ట్రాక్టర్లు .. అన్న చందంగా అడ్డదారుల్లో రేయింబవళ్లు తవ్వి రవాణా చేస్తున్నారు. పూర్తిస్థాయిలో నిఘా లేకపోవడంతోపాటు సంబంధిత అధికారులు (మామూలు)గా తీసుకుంటుండటంతో ఇసుక వ్యాపారు లకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ఫలితంగా నీటి నిల్వల కోసం కోట్ల రూపాయలతో వెచ్చించి నిర్మించిన చెక్‌డ్యాంలు సైతం వరదలకు నీటిపాలవుతున్నాయి.

ఆ గ్రామాలే అడ్డా..

జనగామ జిల్లా చిల్పూరు మండలం నుంచి ప్రారంభమయ్యే చిన్న నీటి ప్రవాహం నష్కల్ వద్ద ఆకేరు వాగుగా మారుతుంది. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం ముల్కలపల్లి సమీపంలో ఖమ్మం జిల్లాలోకి ప్రవేశిస్తుంది. ఖమ్మం రూరల్ మండలం తీర్దాల వద్ద మున్నేరు వాగులో విలీనమై చివరకు కృష్ణా బేసిన్‌లో కలుస్తుంది. ఉమ్మడి వరంగల్ పరిధిలోని 4 (జనగామ, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్) జిల్లాల్లోని 13 మండలాల్లోని 46 గ్రామాల మీదుగా సుమారు 120 కిలోమీటర్లు ప్రవహిస్తోంది. వాగుపై 12 చెక్‌డ్యాంలు ఉండగా.. వాగు పరివాహకంలోని దాదాపు 35 వేల ఎకరాలకు సాగు నీరందిస్తోంది. అదేవిధంగా సమీపం లోని బావులు, బోర్లలో భూగర్భజలాల వృద్ధికి దోహదపడుతోంది. కొన్ని గ్రామాలకు ప్రధాన నీటి వన రుగా ఉపయోగపడుతోంది. జనగామ జిల్లాలోని జఫర్‌గడ్, హన్మకొండ జిల్లాలోని ఐనవోలు, వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలతోపాటు మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడ, నర్సింహులపేట, చిన్నగూడూరు, నెల్లికుదురు మండలాల్లోని పలు గ్రామాలు ఈ ఇసుక అక్రమ రవాణాకు అడ్డాగా మారిపో యాయి.

అనుమతి లేకుండానే..

మానుకోట జిల్లా నర్సింహులపేట మండలం కొసల్లదేవి పల్లితోపాటు చిన్న గూడూరు మండలంలో ఇటీవల వాగులో అక్రమ తవ్వకాలు చేపడుతున్నట్లు సమాచారం. అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకుండానే అక్రమార్కులు ప్లాన్ ప్రకారం.. శని, ఆదివారాల్లో ఎక్కువగా రాత్రి వేళల్లో ఈ తవ్వకాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. అంతేగాక ఇసుకను తరలించే వాహనాల కోసం రైతుల పంట పొలాలు, మోరీలు, చెక్ డ్యాం గేట్లను కూడా ఇసుక మాఫియా ధ్వంసం చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు, మైనింగ్ అధికా రులకు సమాచారం ఇస్తే మాకు సంబంధం లేదని అంటున్నారని, రెవెన్యూ శాఖకు ఫిర్యాదుచేసిన ఫలితం ఉండట్లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారు లు స్పందించి ఇసుక మాఫియా ఆగడాలు అరికట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

అప్పుడు వాళ్లు.. ఇప్పుడు వీళ్లు..

అక్కడక్కడ కేసులు నమోదవుతున్నా.. అప్పుడప్పుడు వాహనాలు సీజ్ అవుతున్నా ఇసుక అక్రమ రవాణా మాత్రం ఆగడంలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, కీలక నేతలు ఇసుక వ్యాపారంలో ఆరితేరారన్న ఆరోపణలు బలంగా వినిపించాయి. పోలీసులు, రెవెన్యూ అధికారుల అండతో ఎమ్మెల్యేల అనుచరులు చెలరేగిపోయారన్న విమర్శలు వెల్లువెత్తాయి. కానీ, బీఆర్ ఎస్ ఓడిపోవడం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ ఇసుక అక్రమ రవాణా ఆగకపోవడం గమనార్హం. అప్పుడు ఆ పార్టీ నాయకులు.. ఇప్పుడు ఈ పార్టీ నాయకులు అన్నట్లుగా పరిస్థితి తయారైందని ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతేగాక కొందరు అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ప్రస్తుతం ఇసుక అక్రమ దందా సాగుతోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఏ జిల్లాను రద్దు చేయం

- ఆ ఆలోచన ప్రభుత్వానికి ఏమాత్రం లేదు
- ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలు యథావిధిగా కొనసాగుతాయి
- జిల్లాల రద్దు అంశంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్లారిటీ

అక్షరదర్బార్, హైదరాబాద్ : జిల్లాల రద్దుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా.. శాసనమండలిలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఏ జిల్లానూ రద్దు చేయదని స్పష్టం చేశారు. పాత జిల్లాలను రద్దు చేయాలన్న ఆలోచన తమ ప్రభుత్వానికి ఏమాత్రం లేదని అన్నారు. ఈ విషయంపై చాలా రోజులుగా ప్రచారం జరుగు తోంది.. జిల్లాలను రద్దు చేసే ఉద్దేశ్యం తమకు లేదని తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలు యథావి ధిగా కొనసాగుతాయని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. కాగా, తెలంగాణలో పలు కొత్త జిల్లాలు రద్దు కానున్నాయని కొన్ని రోజులుగా ప్రచారం జరు గుతోంది. బీఆర్ఎస్ పాలనలో జిల్లాల విభజన అశాస్త్రీ యంగా జరిగిందని.. ఇప్పుడున్న 33 జిల్లాలను కుదిస్తూ 17 లోక్ సభ నియోజకవర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలుగా ప్రకటించనుందనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఈ అంశంపై మంత్రి పొంగులేటి క్లారిటీ ఇచ్చారు.

ఘనంగా మల్లన్న బోనాలు

పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

అక్షర దర్బార్,మహాదేవపూర్ : మండలంలోని బెగ్లూరు గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. బోనాల జాతరకు ముఖ్య అతిథిగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ హాజరై బోనమెత్తి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మహాదేవపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, మంథని డివిజన్ అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, కాటారం మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పెండాల మమత మనోహర్, యూత్ అధ్యక్షుడు అలీమ్ ఖాన్, తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఎస్సైని మాట్లాడుతున్న..

- ఎస్సైకి 85 వేలు ఫోన్‌పే చేయించాలి
- ఎస్బీఐ మినీ బ్యాంక్ నిర్వాహకుడికి కాల్
- ఆన్‌లైన్‌లో రూ. 80వేలు పంపిన రమేష్..
- తరువాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ ..
- మహబూబాబాద్ జిల్లాలో సైబర్ నేరగాళ్ల ఘరానా మోసం
- పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

అక్షరదర్బార్, మహబూబాబాద్ : స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగిపోవడంతో మోసాలు చేయడానికి సైబర్ నేరగాళ్లకు పని సులువు అవుతోంది. చూస్తుండగానే అకౌంట్లలో దాచుకొన్న డబ్బును అందినకాడికి దోచుకుం టున్నారు. అలాంటి ఘటనే మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఏఎస్ఐ నంటూ ఫోన్‌లో మాట్లాడిన కేటుగాడు.. ఓ వ్యక్తి నుంచి రూ.80 వేలు ఫోన్ పే చేయించు కున్నాడు. మోసపోయినట్లు గుర్తించిన నర్సిం హులపేట మండల కేంద్రంలోని ఎస్బీఐ మినీ బ్యాంక్ నిర్వహిస్తున్న గుగులోతు రమేష్ పోలీసులకు ఫిర్యాదుచేశాడు. వివరాల్లోకి వెళ్తే.. నర్సింహులపేట పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ భాస్కర్‌రావును మాట్లాడుతున్నానని ఓ వ్యక్తి .. ఎస్బీఐ మినీ బ్యాంక్ నిర్వహిస్తున్న గుగులోతు రమేష్‌కు ఫోన్ చేశాడు. మాటలు కలిపి, ఎస్సై కూతురు హాస్పటల్‌లో ఉందని, ట్రీట్మెంట్‌కు డబ్బులు కావాలని, క్యాష్ రెడీగా ఉందని, అర్జంట్‌గా ఫోన్‌పే చేయించాలని కోరాడు. హైదరాబాద్‌లో ఉన్న రమేష్ ఆ మాటలు నమ్మి పోలీసు వాళ్లే కదా క్యాష్ ఇస్తారని ఈనెల 13న రూ.80 వేలు ఫోన్ పే చేశాడు. కొద్దిసేపటి తరువాత ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ అని రావడంతో తాను మోసపోయానని తెలుసుకొని పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

- తరుచూ పట్టుబడుతున్నా తగ్గేదేలేదంటున్న కేటుగాళ్లు
- ఆమ్యామ్యాలకు అలవాటు పడిన అధికారులు
- బ్లాక్ మార్కెట్ కు తరలుతున్న రేషన్ బియ్యం
- చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలో రేషన్ బియ్యం పట్టుబడుతున్న తగ్గేదేలే అంటున్న రేషన్ మాఫియా. మండలంలో రేష న్ బియ్యం దందా మూడు లారీలు ఆరు లోడ్లుగా సాఫీగా సాగుతుంది. రేషన్ డీలర్లే సూత్రధారులుగా ఈ దందా యదేచ్ఛ0గా సాగుతోందనీ సమాచారం. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులే నామమాత్రపు కేసులు పెట్టి చేతులు దులుపుకోవడంతో మండలంలో అక్రమ రేషన్ దందా వర్ధిల్లుతుందని తెలుస్తోంది. చాలామంది రేషన్ డీలర్లు రేషన్ కార్డ్ ఉన్నవారికి ఫోన్ చేసి వేలు ముద్ర వేసి డబ్బులు తీసుకుపోండి అంటూ ఫోన్ చేసి ఆ బియ్యాన్ని ఆ బియ్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం. గతంలో రేషన్ బియ్యం దందా గుట్టు చప్పుడు కాకుండా భయం భయంగా కొనసాగిదే.కానీ ఇప్పుడు ఓపెన్ మార్కెట్ గా సాగుతుంది. ప్రతి నెల లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందిస్తుంది. గ్రామాల్లో రేషన్ బియ్యం సేకరణ కోసం అక్రమార్కులు ప్రత్యేకంగా మనసులను ఏర్పాటు చేసుకొని కిలోకు ఎనిమిది నుండి పది రూపాయల చొప్పున చెల్లించి కొనుగోలు చేసిన బియ్యాన్ని ఒక దగ్గర నిల్వ ఉంచి అర్ధరాత్రి 11 నుండి 12 గంటల ప్రాంతంలో బొలెరో వాహనంలో తరలిస్తున్నారు. అధికారులు డీలర్లతో కుమ్మక్కవ్వడంతో తమకు ఎదురులేదన్నట్టు చెలరేగిపోతున్నారని గ్రామాల్లో చర్చ సాగుతుంది. ఇటీవల శాయంపేట మండలంలో అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని తరలించేటప్పుడు టాస్క్ ఫోర్స్ అధికారులకు పట్టుబడ్డారు. బలమైన కేసులు నమోదు చేయకపోవడంతోనే దందాను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారని సమాచారం.

మామూళ్ల మత్తులో అధికారులు

ఓవైపు దళారులు మరోవైపు డీలర్ లు రేషన్ బియ్యాన్ని పక్క దారి పట్టిస్తుండగా సంబంధిత అధికారులు మాములు తీసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.బియ్యం అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పడి పట్టించుకోవడంలేదని విమర్శలు వస్తున్నాయి. రేషన్ బియ్యం కు అధికారులు సహకరించేందుకు అక్రమార్కులు ప్రతినెల 50 వేల నుంచి 60 వేల వరకు అధికారులకు చెల్లిస్తున్నట్లు గ్రామంలో జోరుగా చర్చ సాగుతుంది. అడ్డుకట్ట వేయాల్సిన అధికారులే మాములు మత్తులో పడి మరింత ప్రోత్సాహించేందుకు సహకరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా పంపిణీ వ్యవస్థ పై నిరంతర నిఘను పెంచితే రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకట్ట పడుతుందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

నగరంలో జిలిటెన్ స్టిక్స్, డిటోనేటర్స్

అక్షరదర్బార్, హన్మకొండ: వరంగల్ మహా నగరంలో అక్రమంగా నిల్వచేసిన పేలుడు పదార్థాలను పోలీసులు పట్టుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ కథనం మేరకు.. వరంగల్ ఉర్సుగుట్ట వద్ద గల భీరన్న కుంటలో శివరాత్రి అనిత ఇంటిలో అనుమతిలేకుండా అక్రమంగా పేలుడు పదార్థాలు నిల్వ చేసినట్టు సమాచారం అందింది. మిల్స్ కాలనీ పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు సయుక్తంగా దాడి చేసి జెలిటిక్ స్టిక్స్ 74, డిటోనేటర్స్ 100, ఫ్యూజ్ లు 53 స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకొని శివరాత్రి అనితను మిల్స్ కాలనీ పోలీసులకు అప్పగించారు.

అపరిశుభ్రంగా పెట్రోల్ బంకు వాష్ రూములు

- కంపు కొడుతున్న బాత్ రూములు
- తాగునీటి జాడేలేదు..
- ఇబ్బందిపడుతున్న వినియోగదారులు
- పట్టించుకోని యజమాన్యం

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలోని పెట్రోల్ బంకులు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. పట్టణంలో ఐదారు పెట్రోల్ బంకులు ఉండగా అందులో వాష్ రూమ్ లు కంపు కొడుతూ ప్రయాణికులు వాడుకునేందుకు పనికి రాకుండా ఉన్నాయి. ప్రతి పెట్రోల్ బంక్ లో పక్కాగా ప్రయాణికుల సౌకర్యార్థం వాష్ రూమ్ లను నిర్మించాల్సి ఉండగా నిర్మించి వాటి మెయింటెనెన్స్ పట్టించుకోకుండా యజమాన్యం వదిలేయడంతో అవీ కంపుతో అపరిశుభ్రంగా ఉంటున్నాయి. ప్రతినిత్యం సంపాదిస్తూ కనీస వసతి అయిన వాష్ రూములపై శ్రద్ధ చూపకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు పట్టించుకోని బంక్ యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

అసెంబ్లీ రేపటికి వాయిదా..

- బీఆర్ఎస్ సభ్యుల ప్లకార్డుల ప్రదర్శనపై రగడ
- బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం వాకౌట్
- మరో ఐదు రోజులపాటు సమావేశాలు

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు మరో ఐదు రోజులపాటు జరుగనున్నాయి. ఈమేరకు బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు. ఈనెల 21 వరకు అసెంబ్లీ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈరోజు మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశమైంది. అయితే బీఏసీ సమావేశం నుంచి బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు వాకౌట్ చేశారు. సభా పని దినాలు, సబ్జెక్ట్‌పై క్లారిటీ ఇవ్వనందుకు వాకౌట్ చేసినట్లు బీఆర్ఎస్ ప్రకటించింది. టీ షర్ట్స్‌పై బీఏసీలో వాడివేడి చర్చ జరిగింది. టీ షర్ట్స్ వేసుకుని వస్తే తప్పేంటని బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. పార్లమెంట్‌కు రాహుల్ గాంధీ టీ షర్ట్స్ వేసుకుని వెళ్లడం లేదా అని సమావేశంలో హరీష్ రావు ప్రశ్నించారు. మరోవైపు విపక్ష సభ్యుల నినాదాల మధ్య శాసనసభ రేపటికి వాయిదా పడింది. సభా మర్యాదలు దెబ్బతీసేలా సభ్యులు వ్యవహరిస్తున్నారని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సభలో మంత్రులు ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. దీంతో సభ్యుల వద్ద ప్లకార్డులను తీసుకురావాలని మార్షల్స్కు స్పీకర్ ఆదేశించారు. ప్లకార్డులను మార్షల్స్కు ఇస్తే మాట్లాడే అవకాశమిస్తామని సభ్యులకు సూచించారు. విపక్ష సభ్యుల నినాదాల మధ్య సభను రేపటికి వాయిదా వేశారు.

రేపు బీఆర్ఎస్ నిరసనలు

- అన్ని మండలాల్లో అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు..
- పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు
- అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్

అక్షరదర్బార్, హైదరాబాద్ : అసెంబ్లీ సమావేశాల వేళ బీఆర్ఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. సభ నుంచి వాకౌట్ చేసిన ఆపార్టీ ఎమ్మెల్యేలు రేపు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈమేరకు కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ నాయకులు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి, జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేయడం అమానుషం అన్నారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో రేపు ఉదయం 11 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించాలని కేటీఆఆర్ విజ్ఞప్తి చేశారు.

ఘనంగా మహా పడిపూజ

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో సోమవారం అయ్యప్ప స్వామి నారికేళి మహా పడిపూజ పున్నం సాంబయ్య గురుస్వామి ఇంట్లో గురు స్వామి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా పూలతో అలంకరించిన మండపంలో గణపతి లక్ష్మీదేవి అయ్యప్ప పటాలను అలంకరించి అయ్యప్ప స్వామికి పంచామృతాలతో 18 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప శరణు ఘోషతో గ్రామం మార్మోగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ గురుస్వామి సామల బిక్షపతి, జిన్నా శ్రీనివాస్ రెడ్డి, తోట రాజన్న, ఆకుల శివకుమార్, గట్టు కిషన్, మార్త సుమన్, బొల్లపెల్లి సదానందం, గోరంట్ల ప్రశాంత్, దండిగారి కిరణ్, దురిశెట్టి బిక్షపతి, శ్రీకాంత్, శ్రీధర్, వేణు సాయి,వరుణ్ పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న అయ్యప్ప స్వాములు

ఏసీబీ వలలో ఫారెస్ట్ ఆఫీసర్

- రూ. 4,500 లంచం తీసుకుంటూ పట్టుబడిన హఫీజుద్దీన్
- జగిత్యాల జిల్లాలో ఘటన

అక్షరదర్బార్, జగిత్యాల : జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం మెట్‌పల్లిలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహ్మద్ హఫీజుద్దీన్ ఏసీబీ వలకు చిక్కాడు. ఓ కేసుకు సంబంధించి బాధితుడి నుంచి రూ. 4, 500 లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మహ్మద్ హఫీజుద్దీన్ ను అరెస్ట్ చేసి కరీంనగర్‌లోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

పేషెంట్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యశారద

మెడికల్ ఎక్విప్ మెంట్ ను ప్రారంభిస్తున్న కలెక్టర్ సత్య శారద

పేషంట్లకు ఆసుపత్రి నుంచే ప్రతి ఔషధం

- సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మిక తనిఖీ
- వైద్య సేవలకు సంబంధించిన రికార్డుల పరిశీలన
- అదనంగా రెండు ఓపీ కౌంటర్లకు ఆదేశాలు

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ లోని సీకేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతో పాటు ల్యాబ్, పరిపాలన విభాగం, ఆంటీనేటల్ వార్డ్, లేబర్ గది, పోస్ట్ నెటల్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసీ స్టోర్, కిచెన్ లను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదేవిధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏవైన ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి ప్రతిరోజు 300 మంది పేషంట్లు వస్తున్న దృష్ట్యా ప్రస్తుతమున్న రెండు ఓపి కౌంటర్లకు అదనంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరుచుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వంటగదిని కలెక్టర్ స్వయంగా సందర్శించి సరుకుల నాణ్యతను, వండిన వంట పదార్థాలను పరిశీలించారు.ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది అందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తో పాటు ఐడి కార్డులు అందజేయాలన్నారు. ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేషెంట్లకు ప్రతి ఔషధం ఆస్పత్రి నుండే అందజేయాలని బయట నుండి పేషెంట్ల ద్వారా తెప్పించినట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫార్మసీలో అధికంగా తక్కువగా వినియోగించే ఔషధాల వివరాలు ఫార్మసిస్టును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

- మల్టీ ప్యారామానిటర్

కలెక్టర్ సత్య శారద ఈ ఆసుపత్రిలో మల్టీ ప్యారా మానిటర్ ను ప్రారంభించారు. ఆసుపత్రిని, పరిసరాలను పరిశీలించి పనికిరాని వస్తువులను పరిసరాలలో పేరుకొని ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పరిసరాలలో ఎలుకల నివారణ నిమిత్తం కాంక్రీట్ వేయాలని సూచించారు. పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడంలో భాగంగా వారి సౌకర్యార్థం కావలసిన పరికరాలు, సిబ్బంది తదితర వివరాలను ఉన్నతాధికారులకు పంపుటకు గాను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షర్మిల, ఆర్ ఎంఓలు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ సత్య జిత్ రే , ఏవో సాజిద్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు

- 36 లక్షల మందికి లబ్ధి
- అర్హులకు సన్నబియ్యం కూడా..
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

అక్షరదర్బార్, హైదరాబాద్: సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. శాసన మండలిలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 36 లక్షల మందికి రేషన్ కార్డులు ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు. కార్డుల జారీకి కేబినెట్ సబ్ కమిటీ వేశామన్న మంత్రి.. అర్హులకు ఇప్పుడిచ్చే 6 కిలోల పోర్టిఫైడ్ తోపాటు సన్నబియ్యం అందజేస్తామన్నారు. రేషన్ కార్డులను పాత పద్ధతిలో కాకుండా ఎలక్ట్రానిక్ చిప్‌లు ఏర్పాటు చేసి అందజేస్తామని ఉత్తమ్ వెల్లడించారు.

12 మంది పోలీసు అధికారులకు ప్రమోషన్

- నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి
- ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ పోలీస్ శాఖలో 12 మంది పోలీస్ ఆఫీసర్స్ ప్రమోషన్ లభించింది. అడిషనల్ ఎస్పీ టు ఎస్పీ (నాన్ క్యాడర్)గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీగా ఉన్న జోగుల చెన్నయ్య నాన్ క్యాడర్ ఎస్పీగా పదోన్నతి పొందారు. హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ ఎస్పీగా బదిలీ అయ్యారు. అదేవిధంగా గుణశేఖర్ జోగులాంబ జిల్లా నుంచి ట్రాఫిక్ డీఎస్పీ మేడ్చల్ జిల్లాకు బదిలీ అయ్యారు. నర్సింహారెడ్డి అడిషనల్ డీసీపీ సైబరాబాద్ (క్రైం) నుంచి రాచకొండ ఎస్బీ డీఎస్పీగా, సిద్దిపేట అడిషనల్ డీఎస్పీ మల్లారెడ్డి రాచకొండ ట్రాఫిక్ డీసీపీగా, మద్దిపాటి శ్రీనివాసరావు సీటీసీ అడిషనల్ డీసీపీ నుంచి సీఐడీ ఎస్పీగా ప్రమోషన్ పొందారు. పీ శోభన్క◌ుమార్ అడిషనల్ డీసీపీ సైబరాబాద్ నుంచి డీఎస్పీ (ఎస్‌వోటీ)కు, టీ సాయిమనోహర్ అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ సైబరాబాద్ నుంచి మాధాపూర్ ట్రాఫిక్ డీసీపీగా, డీ రమేష్ ఏఎస్పీ ఇంటెలిజెన్స్ నుంచి ఇంటెలిజెన్స్ ఎస్పీగా పదోన్నతి పొందారు. పీ విజయ్‌కుమార్ అడిషనల్ డీసీపీ రాజేంద్రనగర్ నుంచి సీఐడీ ఎస్పీగా, పీ కరుణాకర్ డీసీపీ ఎస్‌బీ రాచకొండ నుంచి డీజీపీ ఆఫీస్‌కు, కే మనోహర్ డీసీపీ రాచకొండ నుంచి రోడ్ సేఫ్టీ రాచకొండ డీసీపీగా, డీ శ్రీనివాస్ డీసీపీ ఎస్‌వోటీ మాదాపూర్ నుంచి డీసీపీ మేడ్చల్ జోన్‌కు ప్రమోషన్‌పై బదిలీ అయ్యారు.

జోగుల చెన్నయ్య, హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ ఎస్పీ

ఇంటర్ ఎగ్జామ్స్ షెడ్యూల్..

- మార్చి 5 నుంచి 25 వరకు థియరీ..
- ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు ప్రాక్టికల్స్..

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ వార్షిక పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చే మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. జనవరి 29న ఇంటర్ ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్ష, 30న పర్యావరణ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. రెండు పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు జరుగుతుందని పేర్కొంది. ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ ఫస్టియర్ విద్యార్థులకు జనవరి 31న, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫిబ్రవరి 1న జరుగుతుందని తెలిపింది.